

ఎర్రగోలి, పచ్చగోలితో సరిపెడుతూ..ఇష్టారీతిగా విధులు నిర్వర్తిస్తూ సర్కార్ వైద్యంపై నమ్మకం లేకుండా చేసిన గత పరిస్థితుల నుంచి స్వరాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో మార్పులు చోటుచేసుకున్నాయి..వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు రావడంతో పేదలకు ఖరీదైన, మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చింది. అదేబాటలో జడ్చర్లలోని 100పడకల దవాఖాన తుది మెరుగులు అద్దుకుంటున్నది. అతి త్వరలోనే ప్రారంభానికి సిద్ధమవుతున్నది. హాస్పిటల్ అందుబాటులోకి వస్తే పేదలకు వైద్య పరీక్షలతోపాటు ఎక్స్ రే, ఇతర స్కానింగ్ మిషన్లతో వైద్య సదుపాయాలు అందనున్నాయి. ప్రత్యేక మాతా శిశు సంరక్షణా కేంద్రాన్ని అనుబంధంగా ఏర్పాటు చేశారు.

వందపడకల.. వైభవం..!

- కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు
- ఉచితంగా ఎక్స్‌రే, రక్త పరీక్షలు
- తల్లిబిడ్డకు ప్రత్యేక మాతాశిశు సంరక్షణా కేంద్రం
- ఐసీయూ,బ్లడ్ బ్యాంక్ సేవలు
- తుది మెరుగులు అద్దుకుంటున్న జడ్చర్ల నూతన దవాఖాన

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త : 2014కు ముందు జడ్చర్లలో వైద్య సేవలు అంతంత మాత్రమే. ఏ చిన్న రోగం వచ్చినా మహబూబ్‌నగర్ సర్కార్ దవాఖానే దిక్కు. చాలా సందర్భాల్లో ప్రాథమిక చికిత్స కూడా అందని పరిస్థితి. పాడుబడ్డ బంగ్లాలా ఉండేది బాదేపల్లి దవాఖాన. స్వరాష్ట్రంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో వైద్య సేవల్లో చాలా మార్పు వచ్చింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బాదేపల్లి ప్రాథమిక దవాఖానను అప్‌గ్రేడ్ చేశారు. జడ్చర్ల దినదినాభివృద్ధి చెందుతుండడంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సేవలు మెరుగు పడాలని లక్ష్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కాగా జిల్లా కేంద్రం 15కిలోమీటర్ల దూరం ఉండడంతో అతి సమీపంలో ఉన్న కారణంగా 100 పడకల దవాఖాన మంజూరు చేయడం సాధ్యపడని తరుణంలో అన్ని తానై సీఎం కేసీఆర్‌తో తనకున్న ప్రత్యేక అనుబంధంతో పట్టుబట్టి దవాఖానను మంజూరు చేయించారు.

2ఎకరాల విస్తీర్ణంలో..

అత్యాధునిక వసతులతో మెరుగైన వైద్య సదుపాయాలతో ప్రజలకు అందుబాటులో ఉండేలా వంద పడకల ఆసుపత్రిని మండల కేంద్రానికి అతి సమీపంలో కల్వకుర్తి రోడ్డులో నిర్మిస్తున్నారు. మూడు అంతస్థుల్లో లక్షకు పైగా స్క్వేర్ ఫీట్‌తో, రెండు ఎకారలకు పైగా స్థలంలో నిర్మాణం చేపట్టారు. 2017 సంవత్సరంలో మొదట రూ.20కోట్లతో పనులు ప్రారంభించగా ఇప్పటికే రూ.25కోట్ల అంచనా వ్యయంతో పనులు తుది దశకు చేరుకున్నాయి. అతి త్వరలోను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికార యంత్రాంగం చెబుతున్నది.

ఇవీ ప్రత్యేకతలు..

నేషనల్ హైవే -167 ఇదే జడ్చర్ల మార్గంలో వెళ్తుండడంతో ఎమర్జెన్సీ సర్వీసెస్ తప్పని సరి అవసరం ఉంటాయి. దానికి అనుగుణంగా వంద పడకల దవాఖానలో అన్ని రకాల సౌకర్యాలు వసతులు ఉండేలా చర్యలు తీసుకున్నారు. డయాలసిస్, ఐసీయూ, పీడీసీయూ యూనిట్లు, ప్రత్యేక మెటర్నిటి సేవల, ల్యాబ్, బ్లడ్ బ్యాంక్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

ఎన్నికల కోడ్ ముగిసాక ప్రారంభిస్తాం..

100పడకల దవాఖానను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కాస్త ఆలస్యం జరుగుతున్నది. పనులు ఇప్పటికే తుది దశకు చేరుకున్నాయి. కోడ్ ముగియగానే ప్రారంభిస్తాం. గతంలో ఇప్పటికీ వైద్య సేవలు, ఇతర అభివృద్ధి విషయంలో కూడా ప్రజలు అంచనా వేసుకోవాలి. విమర్శించే వాళ్లకు అదే పని. మేం పట్టించుకోం. మాది సంక్షేమం, అభివృద్ధి నినాదం.

- లక్ష్మారెడ్డి,జడ్చర్ల శాసన సభ్యుడు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

బాధితులతో మర్యాదగా మెలగాలి

మహబూబ్‌నగర్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి సమీక్ష

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలనని ఎస్పీ నరసింహ సిబ్బందికి సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పై,హెడ్ కానిస్టేబుల్, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తులను స్వీకరించి రిసెప్షన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారుడు స్టేషన్‌కు రాగానే వారిని కూర్చోబెట్టి సమస్యలను ఆడిగి తెలుసుకొని, సమస్య త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ రికార్డులో -మిగతా2లో..

తెలంగాణ ప్రైవే ట్ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా సెక్రటరీగా ఆర్.శైలజ..

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా విభాగం సెక్రటరీగా వనపర్తి పట్టణానికి చెందిన ఆర్.శైలజను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు సంఘం జాతీయ అధ్యక్షులు గంధం రాములు హాజరయ్యారు.

వాహనాల మళ్లింపుపై అవగాహన..

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లాలోని నేషనల్ హైవే 167కృష్ణ వంతెనపై రహదారి మరమ్మతులు జరుగుతున్న సందర్భంగా మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సబ్ స్టేషన్ దగ్గర సిఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచూర్‌కు వెళ్లే వాహనాలను డైవర్ట్ చేయడం జరుగుతుందని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తూ రాయిచూర్‌కి వెళ్లే వాహనాలను చిత్తనూరు, అమరచింత, జూరాల డ్యాం, గద్వాల, కెటిదొడ్డి, నందిన్నె మీదుగా రాయిచూర్‌కు పంపించడం జరుగుతుందని సిఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. అందుకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని సిఐ తెలిపారు.

తీర్మానాలు లేకుండా ఈజీఎస్ పనులు ఎలా మంజూరు చేస్తారు..?

ఇష్టానుసారంగా పంచాయితీరాజ్ అధికారుల పనితీరు..

పనులు ఎలా చేస్తారో నేను చూస్తా..పెద్దమందడి సర్పంచ్ హెచ్చరిక..

అర్ధాంతరంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం..

పెద్దమందడి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: జాతీయ ఉపాధి హామీ, పంచాయితీ రాజ్ శాఖల అనుసంధానంగా గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి నరగామ పంచాయితీల తీర్మానాలు లేకుండా ఎలా మంజూరు చేస్తారని పెద్ద మందడి సర్పంచ్ కె.వెంకటస్వామి, చిన్నమందడి సర్పంచ్ సూర్య చంద్రా రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ, పంచాయితీ రాజ్ ఏఈ నిలదీశారు. గురువారం ఎంపీపీ మేఘారెడ్డి స్థానికంగా లేకపోవడంతో వైస్ ఎంపీపీ రఘుప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఉదయం 11గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుశాఖల ప్రగతి నివేదికను అధికారులు సభ ముందు ఉంచారు. వ్యవసాయం, మంచినీటి సరఫరా, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, చిన్ననీటి పారుదల, వైద్యఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి శాఖల ప్రగతి నివేదిక అనంతరం ఏపీఓ, పీఆర్ఏఈ ప్రసంగిస్తుండగా పెద్దమందడి మండల కేంద్రంలో చెన్నకేశవ స్వామి గుడి వరకు నిర్మిస్తున్న రూ.26లక్షల సీసీ రోడ్డు మంజూరుకు గ్రామ పంచాయితీ తీర్మానం లేకుండా ఎలా మంజూరు చేశారని సర్పంచ్ వెంకటస్వామి ప్రశ్నించారు. కేవలం ఇద్దరు రైతుల కోసం మాత్రమే రూ.26లక్షల సీసీ రోడ్డు వేస్తారా గ్రామంలో వేయాల్సిన సీసీ రోడ్లు రైతుల పొలాలకు వెళ్లేందుకు వేస్తారా అని అధికారులను ప్రశ్నించారు.

మండల సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రఘుప్రసాద్

పనులను ఎలా ప్రారంభిస్తారో ఎలా పూర్తి చేస్తారో నేను చూస్తానని అధికారులను సర్పంచ్ వెంకటస్వామి హెచ్చరించారు. ఈ వ్యవహారాలన్నీ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని సర్పంచ్ పేర్కొన్నారు. చిన్నమందడి గ్రామంలో కూడా టెండర్లు పూర్తియై ఈఎమ్‌డీలు చెల్లించిన పనులు కూడా ప్రారంభం -మిగతా2లో..

ఈజీఎస్ఏపీఓ, పీఆర్ఏఈ లను నిలదీస్తున్న పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి

నిబంధనల ప్రకారమే ఎన్నికల విధులు..

- ఎమ్మెల్సీ ఎన్నికలకు 17 నోడల్ అధికారులు
- ఎన్నికల ఏఆర్‌వో, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు

మహబూబ్‌నగర్ప్రతినిధి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త: ఎన్నికల నియమ నిబంధనల ప్రకారమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు విధులు నిర్వహించాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్‌వో, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామావు అన్నారు. గురువారం ఆయన మహబూబ్‌గనర్‌లోని ఐడీవోసీ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎఫ్ఎస్‌టీ,ఎస్ఎస్‌టీ,పీఎస్‌టీ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు 17మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారులు వారి పరిధిలో ఎన్నికలకు నియమించబడిన సిబ్బందితో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలన్నారు. విధుల్లో ఎలాంటటి అలసత్వం ప్రదర్శించొద్దన్నారు. ఎన్నికల సిబ్బంది, వివిధ బృందాలు సైతం అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఫిర్యాదులు అందినట్లయితే తక్షణమే స్పాట్‌కు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీ,ఆర్‌డీవో అనిల్‌కుమార్,ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల ఏఆర్‌వో సీతారామారావు

సమావేశానికి హాజరైన ఎన్నికల సిబ్బంది, అధికార బృందాలు

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈనెల 16 నుండి క్యాంపు నడుస్తుందని, ఇప్పటివరకు 726 మందికి కంటి పరీక్షలు నిర్వహించి రీడింగ్ గ్లాస్ 43 అందజేశామని, 157 ప్రిస్క్రిప్షన్ గ్లాస్ వారి ఇళ్లకు పంపుతాని డా.స్రవంతి కలెక్టర్‌కు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడికి వచ్చిన కంటి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద ప్రజల కంటి ఆరోగ్యానికి కంటి వెలుగు - మిగతా2లో..

కళ్లద్దాలు అందజేస్తున్న కలెక్టర్

అదానీ స్కామ్ అతిపెద్ద కుంభకోణం..!

- మోడీ మౌనం దేశానికి ప్రమాదం
- పీఎం అదానీ లోపాయికారి ఒప్పందం
- విలేకరుల సమావేశంలో కేంద్రాన్ని డిమాండ్ చేసిన డీసీసీ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: దేశ ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రమాదంలోకి నెడుతున్న అదానీపై కేసు పెట్టకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈడీ,డైరెక్టరేట్,సెబీ,సీబీఐ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయని, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలు ఎవరి కనుసన్నల్లో నడుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ 2014లో కేంద్రంలో - మిగతా2లో..

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

రూ.కోటి ఇస్తామంటూ ట్రాప్..!

- పేదరికంలో ఉన్న మహిళలే టార్గెట్
- న్యూడ్ ఫొటోలు, వీడియోలు తీసిన దుండగులు
- వివరాలు వెల్లడించిన సీఐ రమేశ్‌బాబు

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త : పేదరికం, అమాయక త్వాన్ని ఆసరాగా చేసుకొని పలువురు మోసగాళ్లు రూ.కోటి ఇస్తామని చెప్పి మహిళలను ట్రాప్ చేశారు. న్యూడ్ ఫొటోలు, వీడియోలు తీసి హైదరా బాద్‌కు చెందిన మరో వ్యక్తికి పంపుతూ దండా నడుపేందుకు తెరతీసిన మోసగాళ్లకు సంబంధించిన కేసును ఎట్టకేలకు పోలీసులు చేధించారు. గురువారం జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రమేశ్‌బాబు వివరాలు వెల్లడించారు. పాన్‌గల్ మండలం శాకాపూర్ గ్రామానికి చెందిన జలాలుద్దీన్, తిమ్మాజిపేట మండలం కోడుపర్తికి చెందిన రాములు, ఆమనగల్లు మండలం పోలెపల్లికి చెందిన శంకర్, పెద్దకొత్తపల్లి మండలం జొన్నలబొగుడ తండాకు చెందిన రాములునాయక్ తదితరులు హైదరాబాద్‌కు చెందిన తిరుపతి అనే వ్యక్తితో -మిగతా2లో..

వివరాలు తెలియజేస్తున్న సీఐ రమేశ్‌బాబు

జిల్లాలో కలిసిన వల్లభంపల్లి గ్రామం..

-గెజిట్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా రేవల్లి మండ లంలో అంతర్భా గంగా ఉన్న వల్లభం పల్లి గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలంలోకి కలుపుతూ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం గెజిట్‌ను విడుదల చేశారు. వల్లభంపల్లి గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలో కలుపడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ విడుదల చేసిన గెజిట్

ముమ్మరంగా...ఆంజనేయస్వామి గర్భాలయనిర్మాణ పనులు..

దేవరకద్ర,ఫిబ్రవరి23 ప్రభాతవార్త: జిల్లాలోని ప్రధాన దేవాలయాలలోని ఒకటైన దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం గర్భాలయ నిర్మాణ పునర్నిర్మాణ పనులు గత కొన్ని రోజులుగా ముమ్మరంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టే ఈ పనులు ప్రస్తుతం బాగా ఊపందుకొన్నాయి. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. అలాగే గ్రామస్థులతో పాటు అందరూ కూడ దేవస్థానం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. దేవస్థానానికి సంబందించిన నిధులతో కూడ మరికొన్ని పనులు చేపడుతున్నారు. దేవస్థానం గర్భగుడికి ఎన్నో ఏళ్ళ చరిత్ర ఉంది. ఈ గర్భగుడికి ఇప్పటికి పై కప్పు లేదు. ఇప్పుడు కూడ ఆచారం ప్రకారం నూతన గర్భాలయానికి పై కప్పు ఏర్పాటు చేయడంలేదు. దీనికి గాను హైద్రాబాద్‌లోని ఘటోకేసర్ వద్ద గర్భాలయనిర్మాణానికి సంబందించి కృష్ణశిలతో రాతి పనులు జరుగుతున్నాయి. గర్భాలయం ద్వారాలను టేకుతో ఏర్పాటు చేస్తున్నారు. దేవస్థానంలో 100 ఏళ్ళకు పైగా చరిత్రగల చింత చెట్టును అలాగే ఉంచుతున్నారు.ఈ చెట్టుకు 100 ఏళ్ళు ఉండటంతో గురుత్వాకర్షణ మహిమశక్తి ఉంటుండంతో చెట్టును అదే స్థానంలో అలాగే ఉంచుతున్నారు. ప్రస్తుతం ఉన్న గర్భాలయాన్ని తొలగించి కొత్త గర్భాలయ మరమ్మతు పనులు చేపడుతున్నారు.

చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానం

గర్భాలయనిర్మాణ పనులను ప్రారంభిస్తున్న అర్చకులు(ఫైల్)

శాస్త్రోక్తంగాగర్భాలయనిర్మాణ పనులు..

గర్భాలయనిర్మాణ పనులు దేవస్తానంలో ఇదివరకే దాదాపు రూ.50లక్షలతో రాజగోపురం పనులు పూర్తయ్యాయి.అలాగే రూ.50లక్షలతో ప్రాకరమండపం పనులు జరుగుతున్నాయి. దేవస్తానం గర్భాలయనిర్మాణ పనులు శాస్త్రోక్తంగా చేపడుతున్నట్లు దేవస్థానం వ్యవస్థాపక వంశీయులు పరిమళాచారి,రామాచారి, భీమాచారి,హన్మేష్‌చారి తెలిపారు.

భక్తుల సహకారంతో 7 గదుల ఏర్పాటు..

దేవస్థానంలో భక్తుల సహకారంతో 7 గదులను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నారు. ఈ గదులు పూర్తయితే దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దేవస్థానం సమీపంలో ఈ గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులుచ కూడ దాదాపుగా పూర్తయ్యేదశకు చేరుకొన్నాయి.

మార్చి 7న పునప్రతిష్ట పూజలు ప్రారంభం..

మార్చి 7న దేవస్థానంలో పునప్రతిష్ట పూజలు ప్రారంభించాలని నిర్ణయించారు. దేవస్థానంలో చేపట్టే పనులను ఆ సమాయానికి పూర్తి చేయనున్నారు. దాదాపు 3 రోజుల పాటు దేవస్థానంలో ఈ పునప్రతిష్ట పూజలు జరుగనున్నాయి. అప్పటి వరకు దేవస్థానంలో ఆంజనేయస్వామి గర్భాలయనిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతుండటంతో స్వామి వారిని ప్రస్తుతం ఉన్న స్థలంలోనుండి తొలగించి దేవస్థానం ముందు కోత్తగా ఏర్పాటు చేసిన బాలాలయంలోకి స్వామివారిని తరలించారు. తాత్కాలికంగా ప్రస్తుతం స్వామివారు అక్కడనే భక్తులకు దర్శనమిస్తున్నారు. దేవస్థానం గర్భాలయనిర్మాణ పనులు పూర్తయ్యేవరకు ఇక్కడే స్వామి వారికి పూజలు చేయనున్నారు.

దేవస్థాన ం అభివృద్ధికి అందరు సహకరించాలి:

రాఘవేంద్రాచారి, దేవస్తానం వ్యవస్థాపక వంశీయుడు

చిన్నరాజమూర్ చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి అందరు సహకరించాలి. -మిగతా2లో..

వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకరులు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

మహబూబ్‌నగర్ జిల్లా : మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ రూరల్, మహబూబ్‌నగర్ క్రైం, రాజాపూర్, భూత్పూర్, బాలానగర్, హన్వాడ

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

ఇంటర్వ్యూ తేదీ:
తేదీ: 25.02.2022 (శనివారం) ఉదయం 11 గం.కు
జడ్చర్ల యూనిట్ కార్యాలయం నందు
ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్ : 9441615424

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు అందించాలి...

కలెక్టర్‌ను సన్మానించిన టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టులకు మండలం, పట్టణ అని తేడా లేకుండా ఇళ్ల స్థలాలను కేటాయించాలని టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను కోరారు. గురువారం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి మెమెంటోతో సన్మానించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు హెచ్ 143 జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్, ఐజేయూ నాయకులు కెఎస్.సురేష్, జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్‌గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖరాచారి, జిల్లా అధ్యక్షులు ఖానాపురం ప్రదీప్‌కుమార్‌లు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో అర్హత గల జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు అందించాలని కలెక్టర్‌ను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వీడియో, ఫోటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ బహుకరణ

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: కల్వకుర్తి మండల పరిధిలోని ప్రాథమికొన్నత పాఠశాల లింగసానిపల్లి గ్రామంలో మాజీ ఎస్ఎమ్‌సీ చైర్మన్ రాములు తల్లిదండ్రులు సంఘం మల్లమ్మ నారాయణల జ్ఞాపకార్థంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం రూ.60వేలు విలువ చేసే ఎల్ఈడీ టీవిని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని, పేద విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేస్తానని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సర్పంచ్ జంగయ్య, యాజమాన్య కమిటీ చైర్మన్ బాల్ నాగయ్య, ఉపాధ్యాయ బృందం సభ్యులు దాత రాములును శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరి, వెంకటేష్, మహేశ్వరం, నెహ్రూ ప్రసాద్, నయూమొద్దిన్ తదితరులు ఉన్నారు.

హజ్ యాత్రికులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి

జిల్లా హజ్ సోసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి ఈ యేడాది హజ్ యాత్రకు వెళ్లదలచిన యాత్రికులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్ సోసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్ కోరారు. గురువారం జిల్లా హజ్ సోసైటీ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. 2023 హజ్ యాత్ర కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు మార్చి 10వ తేదీ వరకు చేసుకోవాలన్నారు. పాస్ పోర్టు, పాస్ పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, రెండు డోసులు కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేసుకున్న సర్టిఫికెట్లు జతపర్చాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తుదారులు ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి నాగర్‌కర్నూల్ జిల్లాలోని హజ్ సోసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో హజ్ సోసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ హఖ్, కార్యదర్శి అలహజ్ ఇబ్రహీం, సయ్యద్ అజీమొద్దిన్, అబ్దుల్ హామీద్, నయీమ్ ఖాన్, ఎజాస్, సలీం, తాహెర్‌లతో పాటు జిల్లా ప్రచార కార్యదర్శి నూరుల్ హక్ తదితరులు ఉన్నారు.

అదానీ స్కామ్ అతిపెద్ద కుంభకోణం..!

మొదటిపేజీ తరువాయి భాగం...

అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రైవేటీకరణ పరుతో అదానీ కోసం నిబంధనలు పక్కన పెట్టి ఎయిర్ పోర్ట్,ఓడరేవులు,పెద్ద పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం దేశాన్ని తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. అదానీ మీద దర్యాప్తు చేయడానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీనని వేయడానికి బీజేపీ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని నిలదీశారు. మోడీ తన రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టడానికి తమ ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా లేని వ్యాపార సంస్థలను శిక్షించడానికి ఈడీ, సీబీఐ వంటి ఏజెన్సీలను వాడుకుంటున్నారు కానీ దేశంలో అతిపెద్ద కార్పొరేట్ స్కామ్ బయటపడితే విచారణ చేయడానికి ఎందుకు జంకుతున్నారని ప్రశ్నించారు. ముఖ్యంగా ముంబై ఎయిర్‌పోర్ట్ అంశంలో ఎలాంటి అనుభవం లేని అదానీ గ్రూప్ కోసం నిబంధనలు మార్చి జీవీకే గ్రూపును సీబీఐ,ఈడీ దాడులతో బెదిరించి అదానీ గ్రూప్‌నకు ఎయిర్‌పోర్ట్ దక్కేలా బీజేపీ వ్యవహరించిందన్నారు.జీవీకేకు అప్పు ఇవ్వలేదు కానీ అదానీగ్రూప్‌నకు మాత్రం కేంద్రం రూ.13వేల కోట్లు మాఫీ చేసి అదానీపై తన ప్రేమను చాటుకున్నారన్నారు. ఎల్ఐసీ కలిగి ఉన్న అదానీ గ్రూప్ స్టాక్‌ల విలువ డిసెంబర్30నాటికి రూ.83వేలకోట్ల నుంచి ఫిబ్రవరి 15నాటికి రూ.39వేల కోట్లకు పడిపోయిందని రూ.30 కోట్ల ఎల్ఐసీ పాలసీదారులు ఈక్విటి హోల్డింగ్‌ల్లో రూ.44వేల కోట్ల క్షీణత ఏర్పడిందన్నారు.షేర్లధరలు పతనం అయ్యాయన్నారు.అదానీ అక్రమాలపై కమిటీ వేసే వరకు చట్టసభల్లో, న్యాయసభల్లో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు.అదానీ స్కాంపై విచారణ జరిపే వరకు వెనక్కి తగ్గేదేలేదన్నారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతరాఘవేందర్ రాజు, పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, జిల్లా ప్రచార కార్యదర్శి బెనహర్, టీపీసీసీ మైనార్టీ కార్యదర్శి పీర్ మహ్మద్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు అజ్మత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా జగదీశ్వర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్ పాల్గొన్నారు.

తీర్మానాలు లేకుండా ఈజీఎస్ పనులు ఎలా మంజూరు చేస్తారు..?

మొదటి పేజీ తరువాయి భాగం...

కావడం లేదని గతంలో ఇక్కడ పని చేసిన పీఆర్ఏఈ పనులను ప్రారంభించాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని గ్రామపంచాయితీ అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంజూరు అయిన పనులను మార్చేస్తున్నారని చిన్నమందడి సర్పంచ్ సూర్యచంద్రారెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గొడవ జరుగుతుండగానే ఇంకా రెవెన్యూ, పశుసంవర్ధకశాఖ, ఐకేపీ, ఉద్యానవన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, అటవీ శాఖ, రోడ్లు భవనాలు, మద్యపాన నిషేద ఆబ్కారీ శాఖ, ఆర్టీసీ శాఖల ప్రగతి నివేదికలపై చర్చించకుండానే సభను అర్ధాంతరంగా ముగించేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు రాజప్రకాష్ రెడ్డి, ఎంపీడీఓ అప్జలుద్దీన్ తదితరులు ఉన్నారు.

రూ.కోటి ఇస్తామంటూ ట్రాప్..!

మొదటిపేజీ తరువాయి భాగం..

కలిసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న 18-30ఏండ్ల మధ్య వయస్సున్న మహిళలను టార్గెట్ చేసుకొన్నారు. ఫొటోలు, ప్రత్యేకించి హస్తరేఖల ఫోటోలు పంపితే స్వామిజీ మీ ఆర్థిక ఇబ్బందులకు పరిష్కారం చూపుతారన్నారు. కోట్ల రూపాయలు వచ్చేలా చేస్తారని ఆశ చూపారు. ఇందుకు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని చెప్పడంతో ఫొటోలు, హస్తరేఖల ఫొటోలు పంపించారు. మీ ఫోటోలు స్వామిజీ చూశారని, మీ ఒంటిపై పుట్టుమచ్చలు, దిగంబరంగా ఉండే ఫొటోలు పంపిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు సమకూరుతాయని ఆశ చూయించినట్లు సీఐ వెల్లడించారు. నిజమే అని ఆశ పడ్డ 30 మంది మహిళలు న్యూడ్ ఫొటోలను నలగురు నిందితులకు పంపడంతో వారు తిరుపతి అనే మరో వ్యక్తికి పంపించారు. ఈనెల18న బాదేపల్లిలో ఓ కాలనీ చెందిన మహిళ ఇంట్లోకి జలాలుద్దీన్ అనే వ్యక్తి ప్రవేశించి ఫొటోలు, వీడియోలు తీసుకుంటుండగా అనుమానం వచ్చిన కాలనీవాసులు 100కు డయల్ చేశారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని జలాలుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. బాదేపల్లికి చెందిన మహిళతోపాటు మరో మహిళ కూడా ఫిర్యాదు చేయడంతో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, ప్రధాన నిందితుడు హైదరాబాద్‌కు చెందిన తిరుపతి అనే వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. నిందితులు చెబుతున్న స్వామిజీకి చెందిన వివరాలు సేకరిస్తామని సీఐ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చారిత్రాక భవనం, రాజ ప్రసాదం...

రాజాకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చిన రాజప్రసాదాన్ని కాపాడాలి.. మూతపడిన హాస్టళ్లను తెరవాలి.. విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి.. విద్యార్థులతో కలిసి అఖిలపక్ష ఐక్యవేదిక మహాధర్నా..

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని మరమ్మత్తులు చేయాలని, హాస్టళ్లు పునర్నించాలని, విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని గత రెండు సంవత్సరాల క్రితం అచలపక్ష ఐక్యవేదిక ఉద్యమం చేస్తే ఆ నిర్ణయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, విద్యాశాఖ కమీషనర్ కళాశాలను సందర్శించి దాని ఎస్టిమేషన్ వేయించి అక్కడే ఇంజనీరింగ్ కళాశాల కూడా తాత్కాలికంగా చేయాలని ముందుకు తీసుకుపోవడం జరిగిందని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులుసతీష్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల పనులు అనివార్య కారణాల వల్ల మళ్లీ ఆగిపోవడంతో ఆయన విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి గరైన వాకాటి కరుణ కి వినతిపత్రం ఇవ్వడంతో ఆమె కూడా స్పందించారని ఆయన తెలిపారు. ఆ తరువాత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలిసి కలెక్టర్ ఆఫీసులో మాట్లాడుతూ కళాశాల భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని మాట ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేనందున అచలపక్ష ఐక్యవేదిక, అన్ని రాజకీయ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి వెంటనే పాలిటెక్నిక్ భవనాన్ని మరమ్మత్తులు చేయాలని అలాగే హాస్టల్లను పున:నిర్మించాలని, విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని వనపర్తికి ఎంతో చరిత్ర కలిగిన రాజ ప్రసాదాన్ని కాపాడాలని విద్యాపర్తిగా గుర్తింపు తెచ్చిన పాలిటెక్ భవనాన్ని రక్షించాలని ధర్నా చేయడం జరిగింది. వనపర్తిలో చరిత్ర కలిగిన రాజ భవనాన్ని మోడల్ గా తీసుకోని సెక్రటరీయట్ నిర్మించామని సీఎం కేసీఆర్ గారే స్వయంగా ప్రకటించారని అన్నారు. అలాంటి భవనాన్ని రక్షించాల్సిన అవసరం అందరికి ఉందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి ఉందని కనుక వెంటనే చర్యలు తీసుకోవాలని అచల పక్షం తరుపున వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో పాటు అచలపక్ష ఐక్యవేదిక, ప్రతిపక్ష నాయకులు, ప్రజా సంఘాల రాయకులు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, బొల్లి అడమ్ రాజు. సూగూరు రాము, రమేష్, డేవిడ్ రాజు, సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆది చంద్రయ్య, కేడీఆర్ లక్ష్మణ్ యాదవ్, భాస్కర్, బాలు, ఎఐఎస్ఎఫ్ విద్యార్థులు, బొడ్డుపల్లి సతీష్, శివశంకర్ యాదవ్, కొంకి రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ముందు ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

స్వచ్ఛతకు ఆద్యుడు సంత్ గాడ్గే బాబ జయంతి...

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాలలో చీపురుదండు వ్యవస్థాపకుడు సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా 146వ జయంతి ని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ ఆదునిక భారతదేశం గర్వించదగ్గ మహావ్యక్తుల్లో గాడ్గే బాబా ఒకరని జ్ఞానం, బుద్ధి, వివేకం, మానవత్వం సర్వ మానవులందరు సమానము చెప్పినటువంటి జ్ఞాన పిపాని సంత్ గాడ్గే బాబా తన జీవిత కాలంలో పీడిత జాతుల్లో ఉన్న అజ్ఞాన అంధకారాన్ని తొలగించడానికి ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప విద్యాదాత అని కొనియాడారు. తన కీర్తన సందర్భంలో దశసూత్రాలు చెప్పేవాడు అప్పు చేసి తీర్థయానరతలకు వెళ్లకూడదు ఆవులను. ఎద్దులను ప్రేమగా చూసుకోండి మీ పిల్లలు తప్పనిసరిగా చిదివించండి దేవిడి పేరుతో మేకలును, కోళ్లను బలి ఇవ్వడం మానేయండి మీ తల్లిదండ్రులను సేవించండి పెండ్లిలో కట్నాలను దూరంగా ఉండండి ఆకలిగా ఉన్న వారికి అన్నం పుట్టండి అంటరానితనాన్ని పాటించకండి, మద్యాన్ని సేవించకండి దేవుడిని కీర్తించడం ఎప్పుడు మర్చిపోకండి అంటూ సమాజ మార్పు కోసం నిత్య తన బోధనలతో జనచైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్, మహాత్మగాంధీ, నెహ్రూ కు స్ఫూర్తి గా నిలిచిన స్ఫూర్తి ప్రదాత ఆయన భారతదేశంలో మన ప్రధానమంత్రి స్వచ్ఛభారత్, స్వచ్ఛతెలంగాణ, స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలకు నిర్వహించడానికి స్ఫూర్తి కూడా గాడ్గే బాబా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, కళాకారుడు నందిమల్ల దప్పు నాగరాజు, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు కావలి బాలస్వామి నాయుడు, ఐక్య వాల్మీకి సంఘం జిల్లా నాయకుడు మండ్ల దేవన్న నాయుడు, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ, వడ్డెమాన్ రాముడు, బీఎస్పీ నాయకులు సులిగిరి వెంకటస్వామి, కురుమూర్తి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బండలయ్య, దాసరాజు ప్రవీణ్, ఆంజనేయులు, భాస్కర్, రాజశేఖర్. విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు పరమేశ్వర చారి, మాధవ చారి, సత్యం చారి, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

ప్రపంచ వ్యాప్తంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలు..

- లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్స్ ద్వారా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుస్తున్నామని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. గురువారం కల్వకుర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వేరుశనగ పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతుల ఆకలి తీర్చేందుకు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా క్లబ్ గవర్నర్ జూలూరి రఘు వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి జూలూరి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నంపెట్టే రైతుల ఆకలి తీర్చే గొప్ప కార్యక్రమం లయన్స్‌క్లబ్ కల్వకుర్తి వారు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమని రమేష్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 620 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పీఆర్‌ఓలు అప్పాయిపల్లి శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి భగవంతు, శ్రీనివాస్,గోవింద్, కృష్ణయ్య, పూరి రమేష్, పొల హరి, కంది ప్రవీణ్, రాఘవేందర్, జూలూరి ప్రకాష్, కోటేశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జూలూరి రమేష్‌బాబు

మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు

కోయిల్‌కొండ,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు గురువారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల ఐకెపి ఎపిఎం విజయకుమారి అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమానికి నాబార్డు ఎజిఎం శ్రీనివాసరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్‌లు ముఖ్య అతిథిగా హాజరై మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని మహిళా సంఘాలు బలోపేతమై ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు సూచించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది తమ ఆర్థిక జీవన విధానాన్ని మెరుగుపరచుకోవాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే సమయంలో తీసుకున్న రుణాలు కూడా సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని వారు తెలిపారు. జీవనోపాదులను మెరుగుపరచుకోవడం కోసం మహిళా సంఘాల సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధితో చేపట్టిన అన్ని రకాల వస్తువులకు మార్కెట్లో మంచి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు బ్యాంకులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి వైపు అడుగులు వేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ శారద, డిపిఎంలు అనిల్, హమీద్, సలోమి, మండల ఐకెపి సిసిలు మల్లేష్,నరేష్, కేశవులు, అకౌంటెంట్ కవిత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాబార్డు ఎజిఎం శ్రీనివాసరావు

గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేసిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్

ధరూర్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ టు ఆల్ కబడ్డి టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ప్రథమ బహుమతి రూ. 10,116, ద్వితీయ బహుమతి రూ. 5,116, ధరూర్ జట్టుకు తృతీయ బహుమతి ఉప్పేరు జట్టుకు రూ. 3,116 నగదు పురస్కారాన్ని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడారంగం కూడా చాలా ముఖ్యమని క్రీడాకారుల యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడారంగం దోహదపడుతుందన్నారు. ఈ క్రీడారంగంలో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని పట్టుదలతో క్రీడల్లో రాణించి రాష్ట్ర , జాతీయ స్థాయిలలో ఉన్నత స్థాయిలో గెలుపొంది విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, మండల ఉపాధ్యక్షులు మునెప్ప, కార్యదర్శి రాము, మండల నాయకులు సుదర్శన్, జగదీష్, నీలహల్లి జగదీష్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం...

కార్యక్రమం ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిట్టదొడ్డి గ్రామంలో ఇంకా ఐదు రోజుల పాటు కంటి వెలుగు పరీక్షా కేంద్రం ఉం టుందని, గ్రామంలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా కంటి అద్దాలు పొందాలని కలెక్టర్ గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలోని ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు శిబిరానికి తరలించాలని వైద్య సిబ్బందికి, అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఇంఛార్జి ప్రోగ్రాం ఆఫీసర్ డా.స్రవంతి, క్యాంపు మెడికల్ ఆఫీసర్ నరేష్, ఆప్తల్మిక్ సత్యచ రణ్‌తేజ, క్యాంపు కో ఆర్డినేటర్ స్వర్ణలత, సబ్ సెంటర్ ఎఎన్ఎం షాహిన్, కేజియ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమ పాఠశాల సందర్శన

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయం ఎంఎస్‌డబ్ల్యూ మొదటి సంవత్సరం విద్యార్థులు మహబూబ్‌నగర్ అంధుల ఆశ్రమ పాఠశాలను గురువారం సందర్శించారు. డా.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎలా చదవగులుతున్నారు..ఏ విధంగా రాస్తున్నారు..ఎలా అర్థం చేసుకుంటున్నారు..వారి మానసిక స్థితిగతుల గురించి పాఠశాల అధ్యాపకుడు భూషణం వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎన్జీఓ వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల ఫోరం జిల్లా డైరీ ఆవిష్కరణ..

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.రవి శంకర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.రామచంద్ర రావు, డా.సాయినాథ్ రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ శ్రీధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో టీఎన్జీఓ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఫోరం వనపర్తి జిల్లా డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల ప్రతినిధులు సురేష్ కుమార్, రవీందర్ గౌడ్, దామోదర్, చంద్రయ్య, మహేశ్వర చారి, శ్రీనివాస్ కొండ, రవీందర్, సీనియర్ అసిస్టెంట్ మధుకర్, మహిళా ప్రతినిధులు గీత, విద్యావతి, డీఈఓ సమీర్‌లు పాల్గొన్నారు.

వివాహవేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి..

దేవరకద్ర,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: దేవరకద్ర ఉమ్మడి మండలంలోని కౌకుంట్ల కొత్త మండల కేంద్రంలో గురువారం జరిగిన వివాహవేడుకల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, వైస్‌యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,నాయకులు శేఖర్‌రెడ్డి,బాబు జాని తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలయాలలో పాల్గొన్న యంపీపీ

వైభవోపేతంగా రాములోరి విగ్రహ ప్రతిష్టాపన

●రామనామ స్మరణతో మారుమోగిన పారుపల్లి

కోయిల్‌కొండ,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గత మూడు రోజులుగా మండలంలోని పారుపల్లి గ్రామ రామనామ స్మరణతో భక్త పారవశ్యముతో పులకించిపోయింది. శ్రీ సీతాసమేత భద్రాచల రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. గురువారం రాములోరి ఆలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చరనాల మధ్య, భక్తజనం మధ్యన పూజాది కార్యక్రమాలు గావించి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. రామాలయ ప్రతిష్టాపన జరపడం గ్రామానికి శుభ పరిణామం అని గ్రామస్తులు పేర్కొన్నారు. రామాలయ ప్రతిష్టాపన సందర్భంగా అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం చేపట్టి పెద్ద ఎత్తున భక్త భజన మండలిచే భజనలు చేపట్టారు. నూతన రామాలయము నిర్మించడం దేవాలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన గావించడం గ్రామంలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతన రామాలయంను మండల ఎంపిపి శశకళ,జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ యాదయ్యయాదవ్, ఎంపిటిసి, మండల వైస్‌ఎంపిపి బి.కృష్ణయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గ్రామ యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

రాములోరి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేస్తున్న దృశ్యం

పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతకుంట, బుసిరెడ్డిపల్లి గ్రామాలలో జరిగిన పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చిక్కెపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాములుయాదవ్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడుతో పాటు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా సెక్రటరీగా ఆర్.శైలజ నియామకం

శైలజకు నియామక పత్రం అందిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా విభాగం సెక్రటరీగా వనపర్తి పట్టణానికి చెందిన ఆర్.శైలజ ను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియామకపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ సంస్థల్లో పని చేసునతన్న ఉద్యోగులకు,కార్మికులకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు సంఘంజాతీయ అధ్యక్షులు గంధం రాములు హాజరయ్యారు.

నామమాత్రంగా కొనసాగిన సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్

వంగూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వంగూరు మండల కేంద్రంలో ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో అధికారులు గతంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వినిపించిన నివేధికలను కూడా ఈ సమావేశంలో వినిపించి చేతులు దులుపుకున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు చేయకపోవడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా ఎంపీపీ భీమమ్మ మాట్లాడుతూ మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో మెలిగి సమస్యలను పరిష్కరించాలని ఆమె సూచించారు. సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకుగ్రామాల్లోనెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఢిక్షనరీల పంపిణీ

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్వకుర్తి విద్యార్థులకు రూ.5వేల విలువ చేసే డిక్షనరీల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిక్షనరీల దాత డిప్యూటీ తహసీల్దార్ కలిమిచెర్ల రాఘవేందర్ హాజరై విద్యార్థులకు ఢిక్షనరీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదవాలని, విద్యార్థులకు క్లాస్ మెట్ క్లబ్ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఢిక్షనరీల దాత రాఘవేందర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు సిద్ధార్థ మహదేవ్, క్లబ్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్, ట్రెజరర్ రాజేందర్, డివిజన్ పూర్వ అధ్యక్షులు శోభన్‌బాబు, సభ్యులు వెంకట రమణ, కవిత తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న స్నేహితులు

గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గద్వాల మండలం ఈడిగోనిపల్లి గ్రామం గ్యాంగ్ నరసింహులు పార్వతి దంపతుల కుమారుడు రవికుమార్, నారాయణపేట జిల్లా ముడుమాల్ గ్రామం సరోజ కీ.శే చిన్న తిమ్మన్న కుమార్తె వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా 1993,94 బ్యాచ్ స్నేహితులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో హాజరైన స్నేహితులకు నరసింహులు కృతజ్ఞతలు తెలుపుతూ 30 సంవత్సరాల క్రితం చదువుకున్న స్నేహితులు తన కుమారుని పెళ్లికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమానికి నెమలికంటి విజయ్, యువ్ నాగరాజ్, శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ వెంకటేశ్వర్‌రెడ్డి, పైపాడ్ శంకర్, మురళి, బీచుపల్లి తుర్కొంపల్లి, గుంత వెంకటేశ్వర్లు, రాముడు పెంచికలపాడు, దర్రెన్న, రమేష్ కానిస్టేబుల్, సంజన, గుంత కళ్యాణ్‌కుమార్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కులస్తులు, పలు రాజకీయ నాయకులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాల గారడి మాటలను నమ్మవద్దు

- ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతాం : డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

వంగూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెట్టేందుకు మాయమాటలు చెప్పి నట్టేట ముంచుతున్నారని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ధ్వజమెత్తారు. గురువారం వంగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, మరోసారి గద్దెనెక్కేందుకు మాయమాటలు చెప్పి ప్రజలను గారడి చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుట్రలను తరిమికొట్టి ప్రజా వ్యతిరేక విధానాలను అంతమొందించేందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా హత్ సే హత్ జోడో యాత్రను ప్రారంభించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల ముందు పెడుతోందని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని స్థితిలో నిత్యావసర ధరలను పెంచి పేదోడికి మూడు పూటల భోజనానికి కూడా ఇబ్బంది కరంగా మారుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులకు మూడు ఎకరాల భూమి, 2 పడకల గృహాల నిర్మాణం, నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన లాంటి పథకాలను గాలికి వదిలేసి స్వలాభాల కోసం పాకులాడుతున్నారే తప్ప మరోకటి లేదన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అల్వాల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, యాదగిరిరావు, మల్లయ్య, జనార్ధన్, దశరథం, మల్లేష్, శివశంకర్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన జంగయ్యకు మంజూరైన రూ.40వేలు, యాదయ్యకు మంజూరైన రూ.52వేలు, పి.మల్లయ్యకు మంజూరైన రూ.19 వేలు,ఎస్.రాజుకు మంజూరైన రూ.15వేలు,ఎంజీ.కాలనీ తాండకు చెందిన జుమాణి మంజూరైన రూ.36వేలు, చెదురుపల్లి గ్రామానికి చెందిన వి.బుజ్జికి మంజూరైన రూ.14వేలు, ఆర్.రూప్లాకు మంజూరైన రూ.17, 500లు, చెర్కూర్ గ్రామానికి చెందిన రాములమ్మకు మంజూరైన రూ.15 వేలు, ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండకు చెందిన ఎన్.విజయ్ కుమార్‌కు మంజూరైన రూ.30వేలు, మాడ్గుల మండలం హున్యతండాకు చెందిన బాబ్యానాయక్‌కు మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి అంటే ఇంతకు ముందు ఎవ్వరికి తెలియదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సీఎం సహాయనిధి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొంత ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఘనంగా ఈదమ్మ మందాత ఉత్సవాలు

ఆలయ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పలువురు నాయకులు

ఎమ్మెల్సీని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో వడ్డెర బస్తీ కాలనీలో వెలిసిన ఈదమ్మ మందాత ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్‌లు ఈదమ్మ మందాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుడుముల మనోహర్‌రెడ్డి, బావండ్ల మధు, బాలునాయక్, శివకుమార్, మక్బూల్, గోళి సురేందర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

వరి పంటను పరిశీలించిన వ్యవసాయాధికారులు

మూసాపేట,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మూసపేట మండల పరిధిలోని జానంపేట, మూసపేట, నిజలాపూర్ గ్రామాలలో ఏరువాక కేంద్రం మహబూబ్‌నగర్ కోఆర్డినేటర్ డా.సిహెచ్ భూషణ్,శాస్త్రవేత్త డా. పి.అర్చన, మండల వ్యవసాధికారి రాజేందర్‌రెడ్డి, విస్తరణ అధికారి నివేదిత వరి పొలాల్లో క్షేత్ర సందర్శనలు చేయడం జరిగింది. వరి పొలాల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండడం, ఎత్తు పల్లాలుగా పొలాలు ఉండడం కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వాడటం, నాటు వేసిన సమయంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన నారు దశలో మోగిపురుగు, కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉండడం వల్ల వరిపైరు 40 నుండి 60 రోజుల దశకు వచ్చినా కూడా ఎదుగుదల సరిగ్గా జరగలేదు. వరిపైరు అక్కడక్కడ ఎండిపోవడం జరిగింది. ఈ సమస్యల నుండి వరిపైరును కాపాడుకోవాలంటే రైతులుప్రస్తుతం చేపట్టాల్సిన చర్యల గురించి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులకు రైతులకు వివరించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న పొలాల్లో ఛానల్ ఏర్పాటు చేసుకోవడం వల్ల వరిపైరు వేర్లకు గాలి వ్యాపించి న్యూట్రియన్స్‌ను మంచిగా తీసుకోవడం వల్ల పైరు పెరుగుదల ఏపుగా పెరగడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఎక్కువగా ఉన్న మురుగునీరును తీసిన తర్వాత జడ్ఎన్804 2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, చేను ఎర్రగా అవ్వకుండా చూసుకోవచ్చన్నారు. ఫార్ములా 6 ఎకరాకు 10 కేజీలు 200 లీటర్ల నీటిలో కలిపి పైపాటుగా పిచికారి చేయడం వలన సూక్ష్మ ధాతువు లోపం నుంచి పైరును కాపాడవచ్చును. మూసపేట పరిధి గ్రామాలలో చవుడు భూములు ఎక్కువగా ఉండడం వల్ల ప్రతిరైతు వరి వేయడానికి ముందుగా వానాకాలంలో తప్పనిసరిగా జీలుగ, జనుము విత్తనాలను చల్లుకోవడంతో పాటు జీలుగు, జనుము మొక్కలు పూతకు రాకముందే కలియదున్నడం వల్ల భూమి సారవంతంగా అవుతుంది. రైతులు కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించుకోవాలి. 20,20,0,13 వాడకాన్ని తగ్గించుకోవాలి. తగ్గించుకోకపోతే సల్ఫైడ్ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. డిఎపి వాడకాన్ని కూడా రైతులు తగ్గించుకోవాలన్నారు. పాస్ఫాటిక్ ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలి. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఉన్న ప్రాంతాలలో క్లోరాట్రనిలిపోల్ 44 గుళికలు గాని కార్టాప్‌హైడ్రో క్లోరైడ్ 500 గ్రాములు చల్లుకోవాలి. రైతులు యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడరాదన్నారు.

వరిపైరును పరిశీలిస్తున్న అధికారులు

అంధత్వ రహిత నివారణకు కంటి వెలుగు కార్యక్రమం

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ రహిత నివారణకు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని 14వ వార్డు సత్యసాయి మందిర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ బావండ్ల మంజులతో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కాలనీల్లోని ప్రజలు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, నాయకులు కూన చంద్రశేఖర్,కృష్ణయ్య, వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలకు సంత్ గాడ్గే బాబా పేరు పెట్టాలి

సంత్ గాడ్గే బాబా 147వ జయంతి వేడుకలు

గాడ్గే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

కొత్తకోట,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: కొత్తకోట పట్టణ కేంద్రంలోని స్థానిక మహాత్మగాంధీ విగ్రహం దగ్గర గురువారం కొత్తకోట రజక సంఘం అధ్యక్షులు రాచాల వెంకటేష్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజక సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ కొత్తకోట మండల పరిషత్ అధ్యక్షులు గుంత మౌనిక, చైర్మెన్ సుకేశిని విశ్వేశ్వర్ పాల్గొన్నారు. సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా 147వ జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు. గత వందేళ్ల క్రితమే స్వచ్ఛ భారత్ అనే కార్యక్రమానికి నాంది పలికిన వారు గాడ్గే బాబా ఆయన ఉండే పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే వారి అది కొన్ని రాష్ట్రాలు విస్తరింప చేశారు. మహారాష్ట్ర పరాంతాలలో అయినా పేరుపై ఆశ్రమాలు ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. స్వచ్ఛ భారత్ పేరుని నేడు బీజేపీ సర్కార్ వారు నిరంతర కార్యక్రమంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నుండి ఇంకా సంత్ గాడ్గే బాబాకు సరైన గుర్తింపు లేదు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి గాడ్గే బాబా పేరుని విద్యాలయాలకు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుంత మౌనిక, స్థానిక చైర్మెన్ సుకేషిని విశ్వేశ్వర్,స్థానిక రజక సంఘం పట్టణ అధ్యక్షులు రాచలవెంకటేష్, స్థానిక కౌన్సిలర్ మన్నెం, నాగన్న సాగర్, చంద్రయ్య, బాలరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయి

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు రంగినేని

పాన్‌గల్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచకుండా ప్రజలను మోసం చూస్తున్నారని టీపీసీసీ సభ్యులు అభిలాష రావు అన్నారు. గురువారం మండల పరిధిలో బుసిరెడ్డిపల్లి గ్రామంలో హాత్ సేహాత్ జోడో యాత్రలో భాగంగా గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటి తలుపు తడు తూ గతంలో కాంగ్రెస్ చేసిన పనులను వివరిస్తూ రాహుల్ గాంధీ సందేశాన్ని తెలియజేశారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని కొన్నేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇందిరమ్మ రాజ్యం కోసం త్వరలోనే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో కిరాణం ఉన్నాయని ప్రజల కష్టాలు నెరవేరనున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ

నట్టల నివారణ మందులు వేస్తున్న పశువైద్యులు

ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి23 ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు మండల పశువైద్య శాఖ అధికారి సుషాన్ కేశి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పశుసంపదను కాపాడడానికి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. గొర్రెల, మేకల సంపదను పెంపొందించుకోవడానికి ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందని అన్నారు. పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయడంతో రోగాలు దూరం అవుతాయని అన్నారు. గొర్రెలు మేకలు బలిష్టంగా తయారు కాయడానికి దోహదం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కురువ యాదవ సంఘం సభ్యులు రాములు పాల్గొన్నారు.

తుల్జ భవాని, సంత్ సేవాలాల్ ఆలయాలాభివృద్ధికి రూ.10లక్షల విరాళం

తుల్జ భవాని ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

వెల్దండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వెల్దండ మండలం కొట్ర తాండ సమీపంలోని తుల్జ భవాని మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు. సంత్ సేవాలాల్ ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారికి పూజా కార్యక్రమాలు చేపట్టి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న తుల్జ భవాని మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణానికి రూ.10లక్షల విరాళం అందజేస్తున్నట్లు జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ హామీ ఇచ్చారు. ఆలయాలాభివృద్ధికి ముందుకొచ్చిన జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్‌ను తండా వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, బీఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ,బీఆర్ఎస్ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బైకును ఢీ కొన్న కారు: ఒకరు మృతి

వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వనపర్తిలో మండల శివారులోని తిరుమలయగుట్ట సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే గురువారం బైకును వనపర్తికి చెందిన యువకులు మహ్మద్ ఫయాజ్ క్రేజీ ఫ్యాషన్, మహ్మద్ జబీహ్ కార్పెంటర్ (25) బైక్ పై పెబ్బేరు నుండి వనపర్తికి వస్తుండగా తిరుమలాయ గుట్ట దగ్గర ఓవర్‌టెక్ చేయబోగా ఎదురుగా వస్తున్న కారు బైక్ ను ఢీ కొట్టింది. ఎండీ జీహ్ అక్కడిక్కడే మృతి చెందగా మమ్మద్ ఫయాజ్ కు తీవ్ర గాయాలు కాగా వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గండీడ్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గండీడ్ మండల కేంద్రంలో సంత్ గాడ్గే బాబా మహరాజన 147వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరుకృష్ణయ్య, హనుమయ్య, మల్కయ్య,సల్కర్‌పేట నాగరాజు,హస్నాబాద్ వెంకటయ్య,రామునాయక్, మాసయ్య,కొమ్ముఅనిల్,హస్నాబాద్‌చంద్రయ్య, కప్లాపూర్ బోజయ్య పాల్గొన్నారు.

న్యాయం జరుగుతుందనే భరోసా ఇవ్వాలి

దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళలకు న్యాయం జరుగుతుందనే భరోసా ఇవ్వాలని ఎస్పీ నరసింహ మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచించారు. గురువారం మహబూబ్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. అనంతరం స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చిన దరఖాస్తుదారులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టన్‌లో నమోదు చేయాలని సూచించారు. స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాలు పని చేస్తున్నాయో లేదో నిత్యం తనిఖీ చేయాలన్నారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌కు వచ్చిన వారికి సరైన న్యాయం చేకూరేలా చూడాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ మహేశ్, ఎమెన్ ఎస్సైలు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్ర ఫౌండేషన్

ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ఇందిరనగర్ కాలనీకి చెందిన కళ్యాణం ఆంజనేయులు మేస్త్రీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు.గత ఆరు నెలల క్రితం మేస్త్రీ పనిచేస్తుండగా మిషన్‌లో చేయపడటంతో చేయికి ఎలాంటి స్పర్శ లేకుండా పనిచేయడం లేదు. చేయి పనిచేయకపోవడంతో ఆంజనేయులు ఇంట్లోనే ఉంటున్నాడు. కుటుంబాన్ని పోషించుకునే పెద్ద దిక్కు ఆంజనేయులుకు ఇలా కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వైద్య సేవలు చేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. స్థానికుల విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ చైర్మన్ కుడుముల చంద్రకాంత్‌రెడ్డి గురువారం తన బృందం సభ్యులతో కలిసి ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. దాతలు ఎవ్వరైన ముందుకొచ్చి ఆంజనేయులుకు వైద్య సేవల కయ్యే ఖర్చులు భరించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఆంజనేయులు కుటుంబ సభ్యులకు ఏదైన ఒక పని కల్పించి వారి కుటుంబానికి బాసటగా నిలుస్తానని పేర్కొన్నారు.

ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి

కొత్తకోట,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: కొత్తకోట పట్టణ కేంద్రంలోని స్థానిక మహాత్మగాంధీ విగ్రహం దగ్గర గురువారం కొత్తకోట రజక సంఘం అధ్యక్షులు రాచాల వెంకటేష్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజక సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ కొత్తకోట మండల పరిషత్ అధ్యక్షులు గుంత మౌనిక, చైర్మెన్ సుకేశిని విశ్వేశ్వర్ పాల్గొన్నారు. సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా అధ్య క్షుడు విజయ్ మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా 147వ జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు. గత వందేళ్ల క్రితమే స్వచ్ఛ భారత్ అనే కార్యక్రమానికి నాంది పలికిన వారు గాడ్గే బాబా ఆయన ఉండే పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే వారి అది కొన్ని రాష్ట్రాలు విస్తరిం ప చేశారు. మహారాష్ట్ర పరాంతాలలో అయినా పేరుపై ఆశ్రమాలు ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. స్వచ్ఛ భారత్ పేరుని నేడు బీజేపీ సర్కార్ వారు నిరంతర కార్యక్రమంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నుండి ఇంకా సంత్ గాడ్గే బాబాకు సరైన గుర్తింపు లేదు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి గాడ్గే బాబా పేరుని విద్యాలయాలకు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుంత మౌనిక, స్థానిక చైర్మెన్ సుకేషిని విశ్వేశ్వర్,స్థానిక రజక సంఘం పట్టణ అధ్యక్షులు రాచలవెంకటేష్, స్థానిక కౌన్సిలర్ మన్నెం, నాగన్న సాగర్, చంద్రయ్య, బాలరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ

ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి23 ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు మండల పశువైద్య శాఖ అధికారి సుషాన్ కేశి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పశుసంపదను కాపాడడానికి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. గొర్రెల, మేకల సంపదను పెంపొందించుకోవడానికి ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందని అన్నారు. పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థిక అభి వృద్ధి సాధించాలని అన్నారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు లు వేయడంతో రోగాలు దూరం అవుతాయని అన్నారు. గొర్రెలు మేకలు బలిష్టంగా తయారు కాయడానికి దోహదం చేస్తాయని అన్నారు.ఈ కార్య క్రమంలో కురువ యాదవ సంఘం సభ్యులు రాములు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RAMAKRISHNA REDDY PANDHI, H.No 1-5, Gandhi Nagar, Badepally, Mahabubnagar-509301, changed/ corrected my name as RAMAKRISHNA REDDY PANDIRI S/o Ananth Reddy P, henceforth known with this name.

(Ro.No. 55097)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

- క్రీడలు స్నేహ బంధాన్ని పెంచుతాయి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో బీఆర్ఎస్ 11 జట్టు గెలుపు
- ఫైనల్ మ్యాచ్ టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించిన మంత్రి

టాస్ వేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

ట్రోఫి అందుకుంటున్న బీఆర్ఎస్ 11 టీం సభ్యులు

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో ఎంబీ చర్చి గ్రౌండ్‌లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడినది. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా టాస్ వేయడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్ హాజరయ్యారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి విజేతగా బీఆర్ఎస్ 11విజయం సాధించారు. స్పాన్సర్ మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్ చేతుల మీదుగా బీఆర్ఎస్ కెప్టెన్ బెక్కరి రాము రూ.25వేలు, ట్రోఫి అందుకున్నారు. 2వ విజేతగా సితార 11విజయం సాధించారు వీరికి రూ.12.500 నగదు బహుమతిని అందజేశారు. మంత్రి ఆధ్వర్యంలో టోర్నమెంట్‌లో మొత్తం 50 టీంలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ మాధవరావు మిత్రబృందానికి మంత్రి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ అభినందనలు తెలిపారు. క్రికెటన టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు నీలస్వామి, మాజీ కౌన్సిలర్ వసంత జయనందం, యూత్ అధ్యక్షులు సూర్యవంశం గిరి, హేమంత్, ప్రశాంత్, ధర్మ, ఆర్గనైజింగ్ సభ్యులు చాంద్ పాష, బుచ్చిబాబు, ఐజాక్, సుకుమార్, నరేందర్, సల్మాన్, సాయి, కోటి, శివ, అహ్మద్, రాము, రవి లు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి : గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులను సూచించారు. గురువారం గట్టు మండలం చాగదోన గ్రామంలో జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరై విద్యా బోధన గావించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు. వచ్చే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ విద్యా బోధన చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద జడ్పీ హైస్కూల్‌లో రూ. 26 లక్షలతో చేపట్టిన పనులు పూర్తయ్యాయని తెలిపారు. యుపిఎస్ పాఠశాలలో రూ. 6 లక్షలతో చేపట్టిన పనులు పూర్తయ్యాయన, టాయిలెట్స్, కంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం బల్గెర గ్రామంలోని సిపిఎస్ స్కూల్‌ను సందర్శించారు. స్కూల్‌లో మన ఊరు మనబడి కింద రూ. 7 లక్షలతో పనులు చేపట్టగా టాయిలెట్స్, వాటర్ ట్యాంక్ పనులు మిగిలి ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మాచర్ల గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌లో రూ. 5 లక్షలతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని, ఉర్దూ స్కూల్‌లో రూ 3.90 లక్షలతో చేపట్టిన టాయిలెట్స్, కంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో చేపట్టిన పనులకు టెండర్లు వేసి అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మిట్టదొడ్డి అంగన్‌వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈ రవిందర్, ఎంపిడిఓ చెన్నయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

అండర్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న కలెక్టర్

అస్తవ్యస్తంగా మారిన అండర్ డ్రైనేజీ

డ్రైనేజీ వ్యవస్థపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గట్టు,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : గురువారం మన ఊరు మనబడి కార్యక్రమం సందర్భంగా గట్టు మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి గట్టు మండల కాలనీ వాసులు మురికి కాలువల గురించి ఫిర్యాదు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొత్తం ధ్వంసమై దుర్వాసన రావడంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయించాలని గ్రామ ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ అక్కడున్న అధికారులను ఆదేశించి తొందరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో హనుమంతురెడ్డి, ఎస్. రామునాయుడు, అశోక్‌కుమార్, గువ్వల నరసింహ, హోటల్ శివ, రామాంజనేయులు, రామకృష్ణ, అంజి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

వెల్దండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేద్దామని, ఆయన ఆశయాలకు అనుగుణంగా గిరిజన సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పాటు పడుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై కొట్ర చౌరస్తాలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటానికి మ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,బీఆర్ఎస్ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరై సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించిందని, సీఎం కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులు ఆర్థికంగా, సామాజిక, రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశంతో 6శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిందన్నారు. గిరిజన సమగ్రాభివృద్ధికి రూ.13.500వేల కోట్లను బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం, తాండలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి తాండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద అనేక కార్యక్రమాలు చేపట్టి సేవాలాల్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలునాయక్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, కల్వకుర్తి మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు బావండ్ల మధు, రవీందర్‌రావు, శంకర్‌నాయక్, పంతులనాయక్,తో పాటు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ధరణి నిర్వహణ, కంటి వెలుగుపై కలెక్టర్ ఆరా

- అడ్డాకుల మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు
- ప్రభుత్వ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులకు సూచనలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రవినాయక్

అడ్డాకుల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మండల స్థాయిలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు మెరుగైన విధంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. గురువారం ఆయన అడ్డాకుల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపిడిఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతేకాక పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని కూడా పరిశీలించారు. ముందుగా అడ్డాకుల తహసిల్దార్ కార్యాలయంలో ధరణి ప్రక్రియను సంబంధిత విభాగానికి వెళ్లి కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో పరిశీలిస్తూ ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని? ఎన్ని పెండింగ్ ఉన్నాయని? తహసిల్దార్ కిషన్‌తో అడిగి తెలుసుకున్నారు. కాగా 46 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహసిల్దార్ తెలుపగా అందుకు గల కారణాలను కలెక్టర్ అడిగారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం లబ్దిదారులు రానందున పెండింగ్‌లో ఉన్నాయని తహసిల్దార్ కిషన్ జిల్లా కలెక్టర్‌కు బదులిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలోని అన్ని గదులను తిరిగి పరిశీలించారు. కార్యాలయంలోనే ఉన్న సబ్ ఇన్స్‌పెక్టర్‌తో జిల్లా కలెక్టర్ శాంతి భద్రతలపై, అదేవిధంగా జాతీయ రహదారి అడ్డాకుల మండల కేంద్రం మీదుగా వెళుతున్నందున రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై వాకబు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి డాక్టర్ అపర్ణతో మాట్లాడుతూ, ల్యాబ్ టెస్టింగ్, కంటి వెలుగు శిబిరాల నిర్వహణ, మందుల అందుబాటు, తదితర అంశాలను గురించి అడిగారు. ఆ తర్వాత ఎంపిడిఓ కార్యాలయంలోని అన్ని గదులను పరిశీలించిన అనంతరం ఎంపిడిఓ మంజులతో కార్యాలయ నిర్వహణ, ఫైళ్ల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని, పల్లె ప్రకృతి వనంలోని చెట్లన్నింటికి క్రమం తప్పకుండా నీరు పెట్టాలని చెప్పారు.

పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెస్టులను అడిగ తెలుసుకుంటున్న కలెక్టర్

డాక్టర్ అపర్ణతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆసుపత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్